# తెలుగు వెలుగులు-9



ద్రమండలం, భూమండలం జట్టులకు క్రికెట్ పోటీ జరిగితే, భూమండలం లో శ్రీ సి. కె. నాయుడు ఉండాలని క్రితం ఒక ఇంగ్లీషు వ్యాఖ్యాత డు.

క్రికెట్ భాషలో "సి. కె." అంటే "క్రికెట్ కింగ్" (క్రికెట్‌కు రాజు) అనే ప్రఖ్యాతివచ్చింది. భారతక్రికెట్ చరిత్రలో రెండు దశాబ్దాలు (1916-1936) నాయుడు యుగంగా ప్రసిద్ధికెక్కాయి.

ఆ కాలంలోనే భారత క్రికెట్‌కు ఒక ప్రత్యేకత, ఒక శైలి, ఒక అపూర్వశక్తి అమరినవి. నాయుడుగారు వచ్చేవరకూ బాటింగ్ మనదేశంలోను విదేశాలలోను కూడా కొంత నిస్సారంగా ఉండేది. ఏదో ఒక విధంగా ఎక్కువ పరుగులు చేసి రికార్డులను సృష్టించడమే అప్పటి ఆటగాండ్ర లక్ష్యంగా ఉంటూ వచ్చింది. బ్యాటింగ్‌లో గొప్ప తెగువ కనిపించేది కాదు. నాయుడు గారికి రికార్డులంటేనే అయిష్టం. అందుకనే ఒకసారి అన్నారు "కావాలంటే 800 పరుగులు చేసాను. కాని ఎందుకు? 'పిచ్' బౌలర్‌కు అనుకూలంగా లేక బౌలర్ బావురు మంటుంటే అతనిపైనా బ్రహ్మాస్త్రంకి? బ్యాట్స్‌మన్‌కు బౌలర్‌కు సమానావకాశాలు ఉంటేనే బ్యాట్ ధాటి చూపాలి" విజ చెప్పినట్లు నాయుడుగారు బ్యాట్ చేసేపద్ధతేఒక గొప్ప రికార్డు.

భారతక్రికెట్ రీతి అంటే ఇదిఅని నిర్వచించి నిరూపించిన మొట్టమొదటి భారతీయులు కొఠారి కనకయ్యనాయుడు. సాహసము శైలి నాయుడు గారికి ఉగ్గుపాలతో వచ్చింది. "కనిపించకుండా వచ్చే బంతిని కనిపించని విధంగా కొట్టి వేయడమే" లక్ష్యంగా ఏడవ ఏటనే క్రికెట్ ప్రారంభించారు. సి. కె. ఒక్కరే 'సిక్సర్' లను మంచినీళ్ళ ప్రాయంగా కొట్ట గలిగింది. వారికి ఏ పోటీలో నైనా బ్యాటింగ్ లో బోణీ 'సిక్సర్'. ఫాస్ట్ బౌలర్లలో ప్రపంచంలోకెల్ల అద్వితీయుడైన మహమద్ నిస్సార్ సయితం సి. కె. ధాటికి ఆగలేకపోయారు. మారిస్ టాటె, జార్జిగియరీవంటి బ్రిటిష్ బౌలర్లను సి. కె. ఎదుర్కొని 100 నిమిషాలలో 153 పరుగులు చేశారు. ఇందులో 11 'సిక్సర్'లు; 13 'ఫోర్'లు (బౌండరీలు). బర్మింగ్‌హామ్‌లో ఆడుతున్నప్పుడు బంతిని బలంకొద్దీ కొట్టితే, అది పోయి ఆటస్థలం అవతలఉన్న నదిలో పడింది.

బౌలింగ్‌లో, ఫీల్డింగ్‌లో, నాయకత్వంలోకూడా సి. కె. ఉద్దండుడైనందువల్లనే ప్రపంచపు గొప్ప "ఆల్ రౌండర్"లలో ప్రముఖులుగా పరిగణన పొందారు.

నాగపూర్‌లో "నాయుడు క్రికెట్ జింఖానా"ను వేల ఖర్చుపై నిర్వహించారు. "తెలుగు యంగ్ క్రికెటర్స్" అనే టీము నెలకొల్పి (1918 ప్రాంతాల) పురుషోత్తం దాస్ షీల్డు పోటీలలో పాల్గొనేవారు.

నాయుడుగారు రైఫిల్ షూటింగ్, వేట, హాకీ, ఫుట్‌బాల్, పోలో, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, బిలియర్డ్స్, స్నూకర్, మల్లవిద్యలలోకూడా ఉద్దండులు.

ఈతరం ఆటగాండ్రు నాయుడును చూసి నేర్చుకోవలసిన విషయాలెన్నో ఉన్నాయనడంలో సందేహంలేదు. ★